క్లుప్తంగా

స్వయంపాలన దినోత్సవం



గీసుకొండ : మండలంలోని గంగదేవిపల్లి జెడ్పీ ఉన్నతపాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠాలు బోధించి మన్ననలు పొందారు. హెచ్ఎం జ్యోతిర్మయి, సర్పంచ్ గోనె మల్లారెడ్డి, శ్రీనివాస్‌రతన్, యాసుఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

నేత్రదానం



నల్లబెల్లి : మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి జెలేందర్(35) అనారోగ్యంతో ఎంజీఎంలో చికిత్స పొందుతున్న అన్నను చూసివచ్చేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి కాలుజారి పడడంతో బుధవారం మృతి చెందాడు. కాగా జెలేందర్ భార్య లావణ్య, తల్లి రాజేశ్వరి కోరిక మేరకు హైదరాబాద్‌కు చెందిన ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకుని నేత్రాలను సేకరించారు. బాధితకుటుంబ సభ్యులను ఆస్పత్రివైద్యులు అభినందించారు.

నియామకం

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణానికి చెందిన కంజర్ల మహేష్‌ను తెలంగాణ అంబేడ్కర్ సంఘం(టీఏఎస్) జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జన్ను నర్సయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని ఇవ్వడంతో మరింత బాధ్యత పెరిగిందని, దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు.

సమాచార హక్కు వికాస సమితి మండల అధ్యక్షుడిగా రమేష్



నర్సంపేట రూరల్ : సమాచార హక్కు వికాస సమితి నర్సంపేట మండల అధ్యక్షుడిగా మండలంలోని ముత్తోజిపేట గ్రామానికి చెందిన చెట్టే రమేష్‌ను నియమించినట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం రమేష్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు రవీందర్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ ఇన్‌స్పెక్టర్‌గా రాజు



వరంగల్ క్రైం : గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.రాజును నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గీసుకొండ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన రాయల వెంకటేశ్వర్లు సస్పెండ్‌కు గురయ్యాడు. కాగా ఈస్థానంలో ఖమ్మం జిల్లాలో పనిచేసిన ఎస్.రాజుకు పోస్టింగ్ ఇచ్చారు.

ఉద్యానవన అధికారిగా జ్యోతి



దుగ్గొండి : మండల ఉద్యానవన శాఖ అధికారిగా జ్యోతి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆసిఫాబాద్(కుమ్రం భీమ్) జిల్లా నుంచి బదిలీపై జ్యోతి ఇక్కడికి వచ్చారు. గతంలో పరకాల ఉద్యానవన అధికారి తిరుపతి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం జ్యోతి జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

చెక్కు అందజేత

శాయంపేట : సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శాయంపేట మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన పోతు వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు.కాగా అతడికి ప్రభుత్వం నుంచి రూ. 48వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా, గురువారం ఎంపీపీ తిరుపతిరెడ్డి వెంకటయ్యకు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, సర్పంచ్ శానం మంజుల పరమేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గండి రాజయ్య పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

శాయంపేట : యువకులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని రాణించాలని అంబేడ్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కల్యాణ్, సీనియర్ జర్నలిస్టు అంకేశ్వరపు ఐల్లయ్య, బీఎస్ఎస్ జిల్లా కార్యదర్శి మగ్గం సుమన్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని ఇటీవల నిర్వహించిన అంబేడ్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. గురువారం క్రీడాపోటీల ముగ్గింపు శిబిరానికి హాజరై మాట్లాడారు.



నర్సంపేట: కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



వర్ధన్నపేట: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేష్



దుగ్గొండి: కంటి వెలుగును ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్

అంధత్వ నివారణకు 'కంటి వెలుగు'

అంధత్వ నివారణకు ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చారని నర్సంపేట, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అరూరి రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా గురువారం కంటి వెలుగు శిబిరాలను ప్రజాప్రతినిధులతో కలిసి వారు ప్రారంభించారు. అదనపు కలెక్టర్లు శ్రీవత్స, అశ్విని తానాజీ వాకడే కంటి వెలుగు శిబిరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖానాపురం: కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



చెన్నారావుపేట: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ పత్తినాయక్, అధికారులు



నర్సంపేట రూరల్: ఇటుకాలపల్లిలో కంటి పరీక్షను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



నెక్కొండ: ప్రారంభిస్తున్న తహసీల్దార్ వెంకన్న



నెక్కొండ: కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు



సంగెం: పరీక్షలు చేయించుకుంటున్న శ్రీవత్స



గీసుకొండలో కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు



ఖానాపురం: ధర్మరావుపేటలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు



గీసుకొండ: కీర్తినగర్‌లో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు



చెన్నారావుపేట: పరీక్షల కోసం వచ్చిన వృద్ధులు

పనులను నిర్లక్ష్యం చేయొద్దు



చెన్నారావుపేట : నర్సరీ పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ కూచన ప్రకాష్ హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని ఖాదర్‌పేట, సూర్యపేట తండా, గొల్లబామతండా గ్రామాలలో నర్సరీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల వేగం పెంచాలని అన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం కనిపించిన తగిన చర్యలు ఉంటాయని అన్నారు. కార్యదర్శి వీరన్నతో పాటు పలువురు ఉన్నారు.

విద్యుత్ స్తంభాలు తొలగించాలి

శాయంపేట : మండలంలోని మాందారిపేట స్టేజీ నుంచి ప్రగతిసింగారం వరకు చేపట్టే రోడ్డు నిర్మాణంలో భాగంగా రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు పూర్తి చేశారని ఆరోపించారు. కాంట్రాక్టర్ అధికారులు, ప్రజాప్రతినిధులు అండదండలు ఉండడంతో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పరామర్శ

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ దేవు సాంబయ్య తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరామర్శించారు. అనంతరం లక్ష్మీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మొల్గూరి భిక్షపతి, కన్నబోయిన రాజయ్యయాదవ్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతితో అధిక లాభాలు

ఖానాపురం : వరి పంట సాగులో వెదజల్లే(తడి) పద్ధతితో అధిక లాభాలు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని ఖానాపురం, ధర్మరావుపేట గ్రామాల్లో వరి వెదజల్లే పద్ధతులతో పాటు మొక్కజొన్న పంటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పద్ధతి ద్వారా రైతులకు ఖర్చు ఆదా అవుతుందన్నారు. కూలీల కొరతను అధిగమించడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. మొక్కజొన్న పంటల్లో కత్తెరపురుగు నివారణ కోసం వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు నూకాల సంతోష్, సంధ్య, నాగరాణి, ఆర్‌బీఎస్ కన్వీనర్ నామాల రవి, వల్లెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న ఏఓ శ్రీనివాస్

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న చిట్యాల తిరుపతి రెడ్డి

నల్లబెల్లి : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని శనిగరంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నేటికి పరిహారం అందించలేదన్నారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నాయకులు కుసుంబ రఘుపతి, బానోసింగ్, జెట్టి రాంమూర్తి, కొలిపాక పైడి, చిట్యాల ఉపేందర్ రెడ్డి, లకిడే శివాజీ, ఒల్లె పైడి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతో గిట్టుబాటు ధర

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో తేజ మిర్చి పండించిన రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గటిక సుష్మమహేష్ మాట్లాడుతూ.. మిర్చి పండిస్తున్న రైతుల దగ్గర నుంచి నేరుగా కల్లాల నుంచి కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు ధరను చెల్లించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మిర్చి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు కల్లాల వద్దనే నాణ్యతను పరిశీలించి వారికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. రైతులకు రవాణా ఖర్చులు, సమయము, తరుగు, తూకంలో మోసం జరుగకుండా కల్లాల దగ్గరనే కొనుగోలు చేస్తామన్నారు. మొట్ట మొదటి సారిగా చింతనెక్కొండలో తేజ మిర్చి గ్రామ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతుకు ఏడు రోజుల్లో వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాషిణివాసు, మౌనిక రాజు, ఉపసర్పంచ్ దేవేందర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, గీత, సీసీలు, రమాదేవి, సుధాకర్, కాంతయ్య, రవీందర్, రాజు, ఎంపీఈఓ రాకేష్, వీఓఏలు రాజు, నర్సింహులు, యాకస్వామి, వివిధ గ్రామాల రైతులు, మహిళా రైతులు వీఓఏలు, వీఓ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్ సుష్మా

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా మాధవరెడ్డి



నూతన కమిటీ సభ్యులకు పార్టీ కండువాలు కప్పుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అండగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఉంటున్నారని పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 5, 10డివిజన్లలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన గురువారం కమిటీలను వేశారు. 5వ డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా కూనాడి అనంతరెడ్డి, అధ్యక్షుడిగా పొన్నం నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎడ్ల రాజేష్, కోశాధికారి పాలడుగుల ప్రభాకర్, 10వ డివిజన్ అధ్యక్షుడిగా మోటం రవికుమార్, ఉపాధ్యక్షులుగా దండు ఐలయ్య, వస్తాం రాము, ప్రధాన కార్యదర్శి పోశాల సురేష్, సహాయ కార్యదర్శి కీర్తి శివప్రసాద్, కొత్తగట్టు కుమార్, మద్దెల రాజు, మానగాని వెంకన్న, కోశాధికారి మేడం కుమార్, యూత్ కమిటీ, మహిళా కమిటీ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

హ్యాట్సాఫ్ డాక్టర్ జీ



చంటి పాపతో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు

నెక్కొండ : మాతృమూర్తిగా.. ప్రాణాలు పోసే వైద్యురాలిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది.. నెక్కొండ పీహెచ్‌సీ వైద్యాధికారి రహిలా తన్వీర్. చేతిలో చంటి బిడ్డతో అమ్మగా.. మరో పక్కా అధికారిగా విధులను బాధ్యతగా నిర్వర్తించారు. స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం విధులను సక్రమంగా నిర్వర్తించడంతోపాటు తన చిన్నారి ఆలనాపాలనను సైతం చూసుకుంటోంది. రెండు విధులు ఒకేసారి నిర్వర్తిస్తున్న అధికారిని చూసిన వారు హ్యాట్సాఫ్ డాక్టర్ జీ అంటున్నారు.

జోరుగా యాసంగిసాగు



ఖానాపురం : పాకాల ఆయకట్టులో ప్రతీ ఏడాది యాసంగి తైబందీని నిర్ణయిస్తుంటారు.. పాకాల సరస్సులో నీటి నిల్వను బట్టి తైబందీ ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం సరస్సులో నీరు అధికంగా ఉండటంతో పాటు గోదావరి జలాలు పాకాల సరస్సుకు వస్తుండటంతో ఆయకట్టు మొత్తంగా తైబందీని నిర్ణయించారు. దీంతో ముందస్తుగా నారు సిద్ధం చేసుకున్న వారు నాట్లు వేస్తున్నారు. ఇందులో భాగంగా రాగంపేటకు చెందిన సరోజన ఆధ్వర్యంలో 31 మంది కూలీలు ఐనపల్లి శివారులో నాట్లు వేస్తూ కనిపించారు. ఎకరాకు రూ.4వేల చొప్పున తీసుకొని నాట్లు వేస్తున్నారు. పాకాల ఆయకట్టు పరిధిలో యాసంగి ఎవుసం ఆరంభం కావడంతో రైతులు బిజీ బిజీగా గడుపుతున్నారు.

సమావేశానికి హాజరు

నర్సంపేట : ముంబయిలోని చెంబూర్ నగరంలో ఈనెల 18, 19తేదీల్లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అంబేడ్కర్) జాతీయ కార్యవర్గ సమావేశానికి నర్సంపేటకు చెందిన ఆర్‌పీఐ(ఏ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య హాజరయ్యారు. రాబోయే 2024సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో పోటీ చేయాలని, మహిళలకు సముచిత స్థానం కల్పించాలని జాతీయ కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు సాంబయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ద్విచక్రవాహనంతో యువకుడు పరార్

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కొందరు యువకులు రాజస్తాన్‌కు చెందిన యువకుడితో బుధవారం ఓ కిరాణం షాపు వద్ద గొడవ జరిగింది. యువకులు గొడవపడుతున్నారనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కల్‌చెడ గ్రామానికి చెందిన యువకులు స్కూటిని వదిలి పారిపోగా దానిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఇదిలా ఉండగా గురువారం మధ్యాహ్నం పోలీస్‌స్టేషన్ నుంచి తన స్కూటిని పోలీసుల కళ్లు గప్పి స్టేషన్ నుంచి యువకుడు తీసుకోని పరారయ్యాడు. వెంటనే గమనించిన శివశంకర్ అనే కానిస్టేబుల్ తన ద్విచక్రవాహనంతో వెంబడించగా తప్పించుకోని వెళ్లిపోయాడు. చేసేది ఏమిలేక పోలీసులు స్టేషన్‌కు తిరిగి వచ్చారు. యువకుడి వెంట పోలీసులు వెంబడించడాన్ని గమనించిన స్థానికులు ఆశ్చర్యంగా చర్చించుకోవడం జరిగింది. ఈ విషయంపై ఎస్సై తోట మహేందర్‌ను వివరణ కోరగా వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఫైన్ వేశామని అతను ఫైన్ చెల్లించిన విషయం కానిస్టేబుల్‌కు తెలియక వెంబడించారని చెప్పారు.

రాజేశ్వర్‌రావు సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



సంతాప సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట రూరల్ : ముగ్ధుంపురం మాజీ సర్పంచ్, చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్, అర్శనపల్లి రాజేశ్వర్‌రావు సేవలు మరువలేనివని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలోని శ్రీ వరి ధాన్య విత్తన సహకార సంఘం ఆవరణలో రాజేశ్వర్‌రావు సంతాప సభను సంఘం అధ్యక్షుడు అర్శనపల్లి మాధవరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి అనాడు నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఎంసీపీఐ(యూ)జాతీయ కార్యదర్శి మద్దికాల అశోక్, సర్పంచ్ పెండ్యాల జ్యోతి, గాదెగోని రవి, కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, నర్ర ప్రతాప్, రాజాసాహెబ్, జన్ను రమేష్, సదానందం, బుచ్చయ్య, డైరెక్టర్లు గోపు జయపాల్‌రెడ్డి, నామాల సత్యనారాయణ, రాదారపు సాంబరెడ్డి, కందిగోపాల్, మోతె సమ్మిరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు



హైస్కూల్ విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు అందించిన ఎల్ఐసీ అధికారులు

నెక్కొండ : విద్యార్థి దశ నుంచే పొదుపు, బీమా పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఎల్ఐసీ డివిజన్ మేనేజర్ థామస్ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్, గౌతమి విద్యానికేతన్ హైస్కూల్‌లో గురువారం ఎల్ఐసీ ఆధ్వర్యంలో స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు దేశ ఆర్థిక రంగాలపై లోతుగా తెలుసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రపంచంతో పోటీ పడాల్సి వస్తోందని, అందుకు ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఆ దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ పురస్కారాలు దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రంగారావు, ఆ సంస్థ మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, సేల్స్ మేనేజర్ చిరంజీవి, బ్రాంచ్ మేనేజర్ లక్ష్మయ్య, అసిస్టెంట్ మేనేజర్ రాజు, గౌతమి స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పన, డైరెక్టర్ శివప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి పరీక్షల్లో నిర్లక్ష్యం వద్దు

● అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

గీసుకొండ : కంటి వెలుగు శిబిరాలకు వచ్చే వారికి వైద్యపరీక్షలు చేయడంలో నిర్లక్ష్యం వీడి జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం మండలంలోని వంచనగిరిలో కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఎంపీడీఓ గద్దం రమేశ్, మండల వైద్యాధికారి మాధవీలత, సర్పంచ్ అమిరిశెట్టి అనసూర్య, ఎంపీటీసీ నాగరబోయిన రజిత, సారంగం,ఎంపీవో ఆడెపు ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం9 గంటలకు గీసుకొండ కంటి పరీక్షల శిబిరాన్ని సందర్శించగా వైద్యులు, గ్రామస్తులు ఎవరూ లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు.